# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం
25.02.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## కాంగ్రెస్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్ అరెస్టు

చర్లపల్లి జైలుకు తరలింపు



05లో..

# అక్రిడేషన్ లేకుంటే అక్షరం ఆగునా?

## అక్రిడేషన్‌లని అంగడి సరుకు చేసిందెవరు?

### రాయితీ కార్డుల కోసం జర్నలిస్టుల తహతహ ఎందుకు?

- అక్రిడేషన్ల బెల్లానికి మరింత తీపి అద్దుతున్నదెవరు?
- రాయితీకార్డుని యూనివర్సిటీ పట్టాకన్నా అధికం చేసిందెవరు?
- పెద్ద మీడియాల వాస్తవ సర్క్యులేషన్‌లు ఎంత?
- ప్రకటనల రూపంలో ప్రజాధనాన్ని దోచేస్తున్నదెంత?
- అక్రిడేషన్ల గోలకి ప్రభుత్వమే ముగింపు పలకాలి

జర్నలిజానికి,అక్రిడేషన్‌కి ఏదైనా సంబంధం ఉందా? అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టా? అక్రిడేషన్ లేకుంటే జర్నలిస్టు కాదా? అనే సందేహాలకు సమాధానం ఇవ్వాల్సిన ప్రభుత్వాతాలు దుదర్శష్టవశాత్తు ఇప్పుడు సమాచారాన్ని ఇస్తూ సమాజంలో జర్నలిజంపై సందేహాలు కల్గేలా చేస్తుండటం గమనార్హం.




2లో..

**అసలు అక్రిడేషన్‌కి** జర్నలిజానికి సంబంధం ఏంటి? అది యూనివర్సిటీ పట్టాకాదు..అది కేవలం ఉచిత బస్సు ప్రయాణ రాయితీ కార్డు మాత్రమే అనే అవగాహన కల్పిం చాల్సిన కొన్ని జర్నలిస్టు సంఘాలు అక్రిడేషన్ కార్డు అనే బెల్లానికి మరింత తీపిని జోడించే యత్నం చేస్తుండగా మరికొన్ని జర్నలిస్టు సం ఘాలు అసలు అక్రిడేషన్ కార్డులు లేకపోతే తమ ప్రాణమో పోతుందనే తరహాలో వినతి పత్రాలు ఇస్తూ తమ స్వంత ప్రచార డబ్బాకొట్టు కుంటూ సామాజిక మాధ్య మాల్లో గొప్ప జర్నలిస్టు సంఘాలుగా ప్రచారం చేసుకుంటున్నాయి. ఈ గందరగోళం నడుమ నిజమైన పాత్రికేయులు,మీడియాలు సైతం ప్రజల్లో మీకు అక్రిడేషన్ కార్డు లేదు కావున మీది మీడియాలు కాదు.. మీరు జర్నలిస్టులు కాదు అనే వివక్షతకు గురవుతున్నారు

# కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే నిర్లక్ష్యం

## రేవంత్ రెడ్డి ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా..?



4లో..

ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా..?

లేక బస్తీ దవాఖానానా..?

ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు..?

మాజీమంత్రి హరీష్ రావు ధ్వజం

# 25మంది ఎమ్మెల్యేల రహస్య మంతనాలు

బీఆర్ఎస్ మునిగిపోయిన నావ

కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు దిమ్మదిరిగే షాక్

కేంద్రమంత్రి బండి సంజయ్



5లో..



5లో..

# విప్లవ పోరాటానికి ముగింపు

- దేవ్‌జీ సహ నలుగురు అగ్రనేతల లొంగుబాటు
- పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది
- వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలి: డీజీపీ
- డీజీపీ సమక్షంలో లొంగిపోయిన తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డి
- అనారోగ్యంతోనే రహస్య జీవితం వదిలాం.. ప్రజా సమస్యలపై ఇకపైనా పోరాటాలు చేస్తాం: దేవ్‌జీ
- నేపాల్‌లో గణపతి.. అదుపులోకి తీసుకున్న పోలీసులు?

తెలంగాణలో రూపుది ద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపో తున్నారని తెలిపారు. మంగళ వారం మావోయి స్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలు గురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగి పోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావో యిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సిం హారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలు గురు అగ్రనేతలు లొంగిపోవ డం ద్వారా మావో యిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు.

# బ్రూక్ చిరస్మరణీయ శతకం

### పాకిస్థాన్‌ను చిత్తుచేసి సెమీస్‌కు ఇంగ్లండ్..!

సూపర్ 8 తొలిపోరులో శ్రీలంకను చిత్తు చేసిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ పని పట్టింది. పల్లెకెలె స్టేడియంలో హ్యారీ బ్రూక్(100) చిరస్మరణీయ శతకంతో పాక్ బౌలర్లపై విరుచుకపడ్డాడు. ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా వెరవని బ్రూక్.. అటాకింగ్ గేమ్‌తో.. కీలక భాగస్వామ్యాలతో లక్ష్యాన్ని కరిగించాడు. విజయానికి పది పరుగుల దూరంలో అతడు ఔటైనా విల్ జాక్స్(28) లాంఛనం పూర్తి చేశాడు. గ్రూప్ బీ నాకౌట్ దశలో రెండు వరుస విజయాలతో ఇంగ్లండ్ సెమీస్‌కు దూసుకెళ్లగా.. పాక్ ఆశలు ఆవిరయ్యాయి. మాజీ ఛాంపియన్




ఇంగ్లండ్ నాకౌట్ దశలో చెలరేగి ఆడుతోంది. ఆతిథ్య శ్రీలంకను 51 పరుగుల తేడాతో ఓడించిన.. హ్యారీ బ్రూక్ సేన పాకిస్థాన్‌పైనా ప్రతాపం చూపింది. 165 పరుగుల ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా.. బ్రూక్ క్రీజునంటుకొని చిరస్మరణీయ శతకంతో మ్యాచ్‌ను ఇంగ్లండ్ వైపు తిప్పాడు. సామ్ కరన్(16), విల్ జాక్స్(28)తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి.. మ్యాచ్‌ను పాక్ నుంచి లాగేసుకున్నాడు.

# అక్రిడేషన్ లేకుంటే అక్షరం ఆగుతుందా?

- అక్రిడేషన్ల బెల్లానికి మరింత తీపి అద్దుతున్నదెవరు?
- రాయితీకార్డుని యూనివర్సిటీ పట్టాకన్నా అధికం చేసిందెవరు?
- పెద్ద మీడియాల వాస్తవ సర్క్యులేషన్‌లు ఎంత?
- ప్రకటనల రూపంలో ప్రజాధనాన్ని దోచేస్తున్నదెంత?
- అక్రిడేషన్ల గోలకి ప్రభుత్వమే ముగింపు పలకాలి?

......................................

ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండేదే జర్నలిజం. ఈ క్రమంలో వార్తల సేకరణలో ప్రయాణం కోసం క్షేత్రస్థాయిలో పర్యటించే విలేకర్ల కోసం బస్సుల్లో రాయితీల సౌకర్యాన్ని ప్రభుత్వాలు కల్పించాయి. ఇందుకోసం అక్రిడేషన్ అనే ఓ కార్డును ప్రవేశపెట్టాయి. ఈ కార్డు ఉన్న జర్నలిస్టులకు కొన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఉచితంగా ఎందుకంటే వార్తలను సేకరించే విలేకర్లకు యాజమాన్యంల నుంచి ఎలాంటి వేతనాలు ఉండవు కావున..వారికి స్వంతంగా డబ్బులు ఖర్చుచేసి క్షేత్రస్థాయిలో వార్తలను సేకరించడం ఇబ్బందిగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వాలు కల్పించాయి. మొదట్లో కొన్ని బస్సుల్లో మాత్రమే ఈ ఉచితానికి అనుమతి ఉండేది..ఇప్పుడు దాదాపు అన్ని బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ కార్డుకు అనుమతి ఉంది. అయితే జర్నలిజానికి, అక్రిడేషన్‌కి ఏదైనా సంబంధం ఉందా? అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టా? అక్రిడేషన్ లేకుంటే జర్నలిస్టు కాదా? అనే సందేహాలకు సమాధానం ఇవ్వాల్సిన ప్రభుత్వాతాలు దుదర్మృష్టవశాత్తు తప్పుడు సమాచారాన్ని ఇస్తూ సమాజంలో జర్నలిజంపై సందేహాలు కల్గేలా చేస్తుండటం గమనార్హం. సమాచార శాఖ నిబంధనల ప్రకారం కొంత మందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తారు. ప్రింట్ కాపీలు, సర్క్యులేషన్, ఎడిషన్‌లు ఇలా అనేక నిబంధనల మేర నడిచే పత్రికలకు, మీడియాలకు ప్రభుత్వ ఎన్‌పానెల్‌మెంట్, అక్రిడేషన్లను జారీ చేస్తుంటాయి. ఈ జారీ క్రమంలో ప్రభుత్వ నిబంధనలు ఏంటి? అసలు ఏ మీడియాలకు అక్రిడేషన్లు ఇస్తున్నారు? ఏ పత్రికలకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రకటనల రూపంలో దోచిపెడుతున్నారు? అనే ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర, అధికారుల దగ్గర సరియైన జవాబే ఉండదు. వాస్తవానికి సమాచార శాఖ ప్రవేశపెట్టిన జీవోలు, నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఏ ఒక్క మీడియా, పత్రిక నడవడం లేదు. వాస్తవ సర్క్యులేషన్‌లు వేరు..చెప్పుకుంటున్న సర్క్యులేషన్‌లు వేరు. నిజానికి రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మీడియా కూడా ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం నిర్వహణ లేదు. ప్రభుత్వానికి చూపించే సర్క్యులేషన్‌లు వేరు..ప్రింట్ చేసే కాపీలు వేరు. కేవలం వేలల్లో పత్రిక ప్రింట్‌లు చేస్తూ లక్షల్లో ప్రింట్ కాపీలు అమ్ముతున్నట్లుగా వివిధ మీడియాలు అగ్రశ్రేణి మీడియాలుగా ప్రభుత్వం నుంచి ప్రత్యేక జీవోలతో చెలామణి అవుతూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోపిడీ చేస్తుండటం విస్మయం కల్గించే అంశమే. ఈ విషయం అటు ప్రభుత్వాలకు, అధికారులకు తెల్సినా..ఏ ప్రభుత్వ ఉన్నా..ఎవరు ముఖ్యమంత్రి ఉన్నా ఈ అతిపెద్ద కుంభకోణాన్ని కదిలించే సాహసం ఎవరూ చేయరు. ఎందుకంటే ఎవరు అధికారంలో ఉంటే ఆ భజన చేసే పార్టీ మీడియాలు, కార్పోరేట్ మీడియాలను పెంచిపోస్తున్నది ఈ రాజకీయపార్టీలే. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా ఈ మీడియాల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. ఇక ఇప్పుడు ప్రభుత్వాలు ఇస్తున్న మీడియాల్లో ఎన్ని ప్రజల్లో ఉన్నాయి? ఎన్ని కాపీలను ప్రింట్ చేస్తున్నారు? అవి చెల్లిస్తున్న జీఎస్టీ ఎంత? కొంటున్న న్యూస్ ప్రింట్ ఎంత? కాల్చుతున్న విద్యుత్ బిల్లులు ఎంత? అసలు ఏ ప్రింటింగ్ ప్రెస్‌లో ఆయా పత్రికలు ప్రింట్ అవుతున్నాయి? సంబంధిత ప్రింటింగ్ ప్రెస్‌ల విద్యుత్ బిల్లులు ఎంత? కొంటున్న న్యూస్ ప్రింట్ ఎంత? ప్రభుత్వానికి చూపెడుతున్న ప్రింట్ కాపీల లెక్క ఎంత? ఇలా అనేక తేలికైన ప్రశ్నలకు జవాబు తేలిగ్గా దొరుకుతుంది. దీని కోసం పెద్దగా విచారణ చేయాల్సిన అవసరమే లేదు. అతిపెద్ద కుంభకోణం తేలిగ్గా బయటకు వస్తుంది. అయితే ఈ ముచ్చట జోలికే ప్రభుత్వాలు కానీ, అధికారులు కానీ పోరు. ఎందుకంటే పెద్ద మీడియాలతో గోక్కుంటే తమ కుర్చీలకు ఎక్కడ ఎసరు వస్తుందోననే భయం ఉంది. సరే.. ఇదంతా వదిలేద్దాం. ఎందుకంటే ప్రజలకోసం ఎంతోకొంత నిజాయితీగా మీడియాలు పనిచేస్తున్నాయి. ఈ క్రమంలో నిజాయితీగా, నిబంధనల ప్రకారం మీడియాలు నడవాలంటే కుదిరేపని కాదు. అందుకే చూసీచూడనట్లు ప్రభుత్వాలు ఉంటున్నాయి అనుకుందాం. ఇంతవరకు బాగానే ఉంది. అయితే వచ్చిన చిక్కల్లా ఒక్కటే..అక్రిడేషన్‌లు అనే ఉచిత బస్సు ప్రయాణ రాయితీ కార్డుని జర్నలిజం పట్టాగా చూపెట్టడమే. ఈ అక్రిడేషన్ అనే రాయితీ కార్డు కోసం అసలు నిజమైన జర్నలిస్టులు ఎందుకు వెంపర్లాతున్నారో.. ఈ పరిస్థితిని ఎందుకు అటు ప్రభుత్వాలు ఇటు జర్నలిస్టు సంఘాలు కల్పిస్తున్నాయో అర్థం కాదు. మొత్తం జర్నలిజం అంతా ఈ ఉచిత బస్సు ప్రయాణ రాయితీ కార్డు చుట్టే తిరుగుతుండటం గమనార్హం. పెద్ద పెద్ద పేరుమోసిన జర్నలిస్టులు కూడా అక్రిడేషన్ లేకపోతే తమ ప్రాణాలు ఆగిపోతాయా ? అనే రీతిలో తహతహలాడుతుంటం విస్మయం కల్గించే అంశమే. అయితే క్షేత్రస్థాయిలో వార్తల సేకరణ కోసం జర్నలిస్టులకు ప్రయాణంలో రాయితీ ఉండాలనే ఉద్దేశ్యంతో కల్పించిన అక్రిడేషన్ రాయితీ కార్డుని అంతవరకే ఉంచితే ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. కానీ అది ఉంటేనే జర్నలిస్టు..ఆ కార్డు ఉంటేనే ఇంటి స్థలం..ఆ కార్డు ఉంటేనే వార్తల సేకరణకు అనుమతి అనే ఓ మూర్కత్వపు వాదాన్ని తెరమీదకు తేవడంతోనే ఈ చిక్కులన్నీ. అక్రిడేషన్ అనే భూతంతో మాట వినని పాత్రికేయులను తమ మాట వినేలా చేసుకోవడంతోపాటు అక్రిడేషన్ అనే బెల్లాన్ని ఉపయోగించి భజన మీడియాలను తమ గుప్పిట్లో ఉంచుకోవడానికి అటు పాలకులు, ఇటు కొన్ని జర్నలిస్టు సంఘాలు తెచ్చిన దౌర్భాగ్యమే అక్రిడేషనే సర్వం అనే వాదం. ఈ కార్డు ఉంటే చాలు అన్నీ ఉన్నట్లే అనుకునే ప్రచారం జోరందుకోవడంతో ఇక అక్రిడేషన్ అనే రాయితీ కార్డు యూనివర్సిటీ పట్టాకన్నా ఎక్కువయింది. అసలు జర్నలిజం అంటే ఎంటో..అక్రిడేషన్ అంటే ఏంటో తెలియని కొందరు అధికారులు..కొన్నివర్గాల ప్రజలకు అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్టు అనే ముద్రని బలంగా వేయడంలో ఓ కుట్ర దాగి ఉంది. ఆ కార్డు ఉంటేనే జర్నలిస్టులని, లేకుంటే నకిలీలనే ప్రచారాన్ని ఓ పథకం ప్రకారం అటు ప్రభుత్వాలు, ఇటు కొన్ని జర్నలిస్టు సంఘాలు చేశాయి. దీంతో అక్రిడేషన్ కార్డు ఉంటే డబుల్ బెడ్ రూం ఇండ్లు,, అక్రిడేషన్ ఉంటే పిల్లలకు ప్రైవేటు బడుల్లో ఫీజుల రాయితీలు, అక్రిడేషన్ ఉంటే ప్రెస్‌క్లబ్బులో సభ్యత్వాలు,, గుర్తింపులు అనే ప్రచారంతో కొందరు నాన్ జర్నలిస్టులకు ఈ అక్రిడేషన్ కార్డు అంగట్లో కొనుక్కునే సరుకుగా మారింది. ఒక్కో కార్డుకు రూ.30 నుంచి 50 వేల దాకా వెచ్చించి అక్రిడేషన్ కొనుగోలు చేసి ఒక్కరోజులో అక్రిడేటెడ్ జర్నలిస్టుగా, సీనియర్ పాత్రికేయుడిగా మారిపోయినవారు లెక్కలేనంతమంది.




అక్షరం ముక్కరాయలేనివారు, అసలు జర్నలిజంతో సంబంధంలేనివారి చేతిలో లెక్కలేనన్ని అక్రిడేషన్లు ఉన్నాయి. ఇప్పుడు వారంతా సీనియర్ జర్నలిస్టులు..వారికే ఇండ్ల జాగలు. ఈ కార్డు ఉపయోగించే రెండు మూడు ప్రాంతాల్లో ఇండ్ల జాగలు కొట్టేసిన పేరుమోసిన దళారీ పాత్రికేయులు ఎందరో..ఇలా చెప్పుకుంటూపోతే అనేక చీడలు, దౌర్భాగ్యవిధనాలు పాత్రికేయాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ మురికిని వదిలించాల్సిన పాలకులు కొత్తకొత్త జీవోల పేరుతో మరింత మకిలీని అంటించే ఎత్తుగడలు వేస్తున్నారు. జర్నలిజానికి పట్టిన క్యాన్సర్‌కన్నా ప్రమాదకరం అక్రిడేషన్ల జాడ్యం. ఈ అక్రిడేషన్‌లు, ఎన్‌ప్యానెల్‌మెంట్ల బాగోతాన్ని కూకటివేళ్లతో పెకిలించాల్సిన మీడియా అకాడమీ పెద్దలు, కొన్ని పేరుగొప్ప జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వానికి మరింత తప్పుడు సమాచారం ఇస్తూ తమ ప్రాభవాన్ని నిలుపుకునే ప్రయత్నం చేస్తుండటం గమనార్హం. అసలు అక్రిడేషన్‌కి జర్నలిజానికి సంబంధం ఏంటి? అది యూనివర్సిటీ పట్టాకాదు..అది కేవలం ఉచిత బస్సు ప్రయాణ రాయితీ కార్డు మాత్రమే అనే అవగాహన కల్పించాల్సిన కొన్ని జర్నలిస్టు సంఘాలు అక్రిడేషన్ కార్డు అనే బెల్లానికి మరింత తీపిని జోడించే యత్నం చేస్తుండగా మరికొన్ని జర్నలిస్టు సంఘాలు అసలు అక్రిడేషన్ కార్డులు లేకపోతే తమ ప్రాణమో పోతుందనే తరహాలో వినతి పత్రాలు ఇస్తూ తమ స్వంత ప్రచార డబ్బాకొట్టుకుంటూ సామాజిక మాధ్యమాల్లో గొప్ప జర్నలిస్టు సంఘాలుగా ప్రచారం చేసుకుంటున్నాయి. ఈ గందరగోళం నడుమ నిజమైన పాత్రికేయులు, మీడియాలు సైతం ప్రజల్లో మీకు అక్రిడేషన్ కార్డు లేదు కావున మీది మీడియాలు కాదు.. మీరు జర్నలిస్టులు కాదు అనే వివక్షతకు గురవుతున్నారు. 30 సంవత్సరాలుగా జర్నలిజంలో ఉండి..వివిధ కారణాలతో అక్రిడేషన్లు లేని పాత్రికేయులు ఇప్పుడు ఈ దుర్మార్గపు ప్రచారాలతో జర్నలిస్టులుగా కాకుండా పోతున్న ఎత్తుగడలను అడ్డుకోవాల్సిందే. అసలు ఈ అబద్ధపు ప్రచారాలకు, అక్రిడేషన్ల గందరగోళానికి ప్రభుత్వమే ముగింపు పలకాలి. అసలు జర్నలిజానికి, అక్రిడేషన్‌నికి సంబందంలేదని.. ఆయా మీడియాలు ఇచ్చే ఐడీ కార్డులు, క్షేత్రస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ అన్ని ప్రభుత్వరాయితీలు ఉంటాయని, చిన్న, పెద్ద అనే వివక్షత లేదని ప్రభుత్వమే స్వయంగా ప్రకటిస్తే అంగట్లో అక్రిడేషన్‌ల గోల ఉండదు. పబ్లిసిటీ యావ జర్నలిస్టు సంఘాల ఊకదంపుడు ప్రచారాలు ఉండవు. దీంతో నిజమైన పాత్రికేయులకు మేలు చేసినవారవుతారు. మరి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాల్సిన తరుణం ఇదే.




....................

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**

---

# సర్పంచుల సమస్యలపై నిర్లక్ష్యం

## దోచుకునే లీడర్ల మాటకే ప్రాధాన్యం?

**వాస్తవం: జైపూర్**

సింగరేణి పవర్ ప్లాంట్‌పై స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి పేరుతో పెద్ద ఎత్తున హామీలు ఇచ్చినా, సింగరేణి విద్యుత్ పవర్ ప్లాంట్ దత్తత తీసుకున్న గ్రామాల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో కొందరు దోచుకునే లీడర్ల మాటకే ప్రాధాన్యం ఇస్తున్నా రనే విమర్శలు మరింత చర్చకు దారి తీస్తున్నాయి.

**దత్తత గ్రామాల సర్పంచుల ఆవేదన**

పెగడపల్లి, గంగిపల్లి, ఎల్కంటి వంటి దత్తత గ్రామాల సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం పలుమార్లు పవర్ ప్లాంట్ అధికారులను కలిసి వినతులు సమర్పించినట్లు సమాచారం. తాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కాలుష్య నియంత్రణ చర్యలు, పాఠశాల భవనాల మరమ్మతులు వంటి అంశాలపై ప్రతిపాదనలు ఇచ్చినా వాటిపై చర్యలు కనిపించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. గ్రామ ప్రజల అవసరాలు పక్కనబెట్టి, అధికారుల వద్దకు వెళ్లే ప్రతిసారీ నిర్లక్ష్య ధోరణి ఎదురవుతోందని సర్పంచులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. గ్రామ సేవ చేయాలనే ఉద్దేశంతో మాట్లాడితే వినే పరిస్థితి లేదని వారు వాపోతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

**లీడర్ల ఒత్తిళ్లకే ప్రాధాన్యం?**

ఇదే సమయంలో కొందరు స్థానిక రాజకీయ నాయకుల మాటలకు మాత్రం వెంటనే స్పందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టులు, వాహనాల అద్దె, పనుల కేటాయింపుల విషయంలో కొందరు లీడర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్లాంట్‌లో జరిగే కొన్ని నిర్ణయాలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయం లేకుండానే తీసుకుంటున్నారని, ఇది దత్తత గ్రామాల ఉద్దేశ్యానికే విరుద్ధమని స్థానికులు అంటున్నారు.

**అక్రమ ఇసుక రవాణా ఆరోపణలు**

ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో భారీ వాహనాలు సంచరిస్తున్నాయనే సమాచారం వెలుగులోకి వచ్చింది. దీనిపై పర్యవేక్షణ లోపం ఉందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ కఠిన చర్యలు కనిపించలేదని అంటున్నారు. కాంట్రాక్టుల కేటాయింపులపై అనుమానాలు కొంతమంది నాయకుల వాహనాలను కాంట్రాక్టుల కింద వినియోగిస్తున్నారనే వార్తలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

**నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ జరిగిందా?**

పారదర్శకత పాటించారా? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**సీఎండీకి ఫిర్యాదు సిద్ధం?**

ఈ వ్యవహారంపై త్వరలోనే సింగరేణి సీఎండీకి అధికారిక ఫిర్యాదు చేయాలని దత్తత గ్రామాల సర్పంచులు యోచిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను కూడా కలిసి తమ సమస్యలను తెలియజేస్తామని వారు పేర్కొంటున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా సర్పంచుల సమస్యలను పట్టించుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.



# ఘనంగా దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు

**వాస్తవం : కాటారం**



కాటారం మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 53 కిలోల భారీ కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..దివంగత నేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్ఫూర్తిని కొనసాగిస్తూ, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అండగా నిలుస్తూ ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తున్న శ్రీను బాబు సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. యువ తకు మార్గదర్శిగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్న శ్రీను బాబు ఆయురారో గ్యాలతో మరిన్ని ఉన్నత స్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణ

**వాస్తవం: కాటారం**



కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అడ్డూరి బాబు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర, బాధ్యతలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారదర్శక పాలన, అభివృద్ధి పనుల సమర్థ నిర్వహణలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా శ్రీనివాస్, డి. రాజశేఖర్, బి. దేవేందర్ రెడ్డి, కె. మహేష్ పాల్గొని వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు. గుండ్రాత్తి, దామరకుంట, ఎలసాగర్, రం గారం, రేగులగూడెం, శంకరంపల్లి గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల సందర్భంగా 144 సెక్షన్ అమలు

**వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్**

**వాస్తవం: వేములవాడ**

నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వేములవాడ మండల పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు బుధవారం నుండి మార్చి 18 వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ జూని యర్ కళాశాల , వివేకానంద జూని యర్ కళాశాల, సుమిత్ర శ్రీ వొకేషనల్ జూనియర్ కళాశాల పరిసరాల్లో 200 మీటర్ల వరకు ఈ ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. పరీక్షా దినాల్లో ప్రతిరో జూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపుగా చేరడం నిషిద్ధమని తెలిపారు.కేంద్రాల సమీపంలోని ఫోటోకాపీ (జిరాక్స్) షాపులు, ఇం టర్నెట్ సెంటర్లు పరీక్షా సమయం



లో మూసివేయాలని, లౌడ్ స్పీకర్లు లేదా ఇతర శబ్దం కలిగించే పరికరాల వినియోగంపై నిషేధం ఉందన్నారు.

# రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు**

**రామచంద్ర రెడ్డి**

**వాస్తవం : దౌల్తాబాద్:**

రైతు భరోసా నిధులను సకాలంలో జమ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాట వేత వైఖరి అవలంబిస్తోందని మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామ చంద్ర రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే రైతు భరోసా గుర్తుకు వస్తుందా అంటూ మండిపడ్డారు. రైతు పెట్టుబడులకు ఉపయోగపడాల్సిన రైతు భరోసాను ఇప్పటి వరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన వెంటనే గంటల వ్యవధిలో రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ య్యేవని, వాటితో రైతులు అప్పులు చేయకుండా పంటలు సాగు చేసుకునే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా విషయంలో దాట వేత ధోరణి అవలంబిస్తూ రైతులను



మోసం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏపీవో వెంకన్న



**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఏపీవో వెంకన్న తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో సుమారు 10 00 మంది కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటూ ఉపాధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కొంత మంది కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తుండటంతో ప్రస్తుతం తక్కువ మందితో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ పనులు ఆగకుండా నిరంతరం కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకుని స్థిరమైన ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరి స్థితిని మెరుగుపర్చుకోవాలని ఏపీవో వెంకన్న సూచించారు.

## మహిళా న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ



**వాస్తవం : వేములవాడ**

నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న జి కళ్యాణిపై దుండగులు ఈనెల 22న దాడి చేయడాన్ని నిరసి స్తూ వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుడిసె సదానందం మాట్లాడుతూ.... మహిళా న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పిట్టల మనోహర్, పెంటరాజు, కొడిమ్యాల పురుషోత్తం, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, ప్రవంతి, అపర్ణ, నాయిమా నాసారి,న్యాయవాదులు పాల్గొన్నారు.

**కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభకు వందేళ్లు నిండిన సందర్భంగా**

# పోస్టర్ ఆవిష్కరణ



**వాస్తవం : చెన్నూర్ అర్బన్**

కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహా సభకు వందేళ్లు నిండిన సందర్భంగా ఫిబ్రవరి 27న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆవిష్కరణలో పాల్గొన్నవారు మాసా నిరమేష్, తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ అది ల్, సతీష్, ఎగుడ సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే నిర్లక్ష్యం

రేవంత్ రెడ్డి ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా..?
బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తి
2024 దసరాకే ప్రారంభం కావాల్సింది
కేసీఆర్ ఉండి ఉంటే ఈ పాటికి ప్రజలకు అందుబాటులోకి
జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారు
కావాల్సిన సిబ్బంది రిక్రూట్‌మెంట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా..?
కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు..?
పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు
ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా..? లేక బస్తీ దవాఖానానా..?
ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు..?
మాజీమంత్రి హరీష్ రావు ధ్వజం

**వరంగల్:** వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోందని హరీష్ రావు అన్నారు. 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సింది. కేసీఆర్ ఉండి ఉంటే ఈ పాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేది. కానీ కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదు. రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ. కేసీఆర్ కట్టిన ఈ హెల్త్ సిటీ మీద లేదు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి. రోగుల బంధువుల కోసం కేసీఆర్ ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించింది. రోడ్ నెట్‌వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ నిర్లక్ష్యం. ఈ హెల్త్ సిటీకి ఎన్ని నిధులు కావాలో బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి పెట్టింది.

**ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు..?**

కానీ మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారు. 2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలి. ఇంతవరకు రిక్రూట్‌మెంట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా..? నోటిఫికేషన్ ఇచ్చారా..? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు..? పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా..? లేక బస్తీ దవాఖానానా..? ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో బస్తీ దవాఖానాలు పెట్టాం. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండి. వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలి. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహార దీక్షకు దిగుతాం. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్‌లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా మారిందని హరీష్ రావు అన్నారు. వరంగల్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అసలు సోయి ఉందా.. ? ఎంజీఎం పరిస్థితి చూస్తే వార్తలు రాసి రాసి పత్రికా విలేకరులే విసిగిపోయారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు వరంగల్ వచ్చినా ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా..? అని హరీష్‌రావు ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఆరోగ్య మంత్రి అటువైపు వెళ్లారా..? ఎంజీఎం ఇప్పుడు ఎలుకలు, పందికొక్కులకు నివాసంగా



మారింది. వీల్ చైర్లు, స్ట్రెచర్లు, మంచాలు లేవు. టెస్టులకు మెటీరియల్ లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎంజీఎంలో 250 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేశాం. కానీ ఇప్పుడు ఆపరేషన్ థియేటర్లలో ఏసీలో నీళ్లు కారుతున్నాయని థియేటర్లనే మూసేశారు. రోగులను హైదరాబాద్ కు పంపిస్తున్నారు. మేము కేథలాబ్ లు, మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మీ చేతిలో పెడితే, వాటిని నడిపించే సత్తా కూడా మీకు లేదన్నారు. ఎక్స్‌రే మిషన్లు పనిచేయవు. ఆయుష్ ఆసుపత్రిలో మందులు లేవు. ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో హరీష్ రావు వెంట మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

నేటి నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల, తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ జె సీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇం



టర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకం డ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని, ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టుపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సీఎండీ



**వాస్తవం : కాటారం**

కాటారం గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్‌ను టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్యానెల్స్ ఏర్పాటు విధానం, నిర్వహణ పనితీరును సమగ్రంగా పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెంపు ద్వారా విద్యుత్ సమస్యలను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని తెలిపారు. సోలార్ ప్రాజెక్టులు సమర్థవంతంగా పనిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. తనిఖీ సమయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రాజెక్టు వివరాలను వివరించారు. గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు శాఖ కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# కుమ్మెర జాతరలో అమానుషం

**నాగరిక సమాజానికి సిగ్గు చేటు**
**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి సాతూరి వెంకన్న మాదిగ**

**వాస్తవం : ఎల్కతుర్తి**

నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండలం, కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా జరిగిన దారుణ ఘటన సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి దళితరత్న సాతూరి వెంకన్న మాదిగ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ కుల వివక్ష పేరుతో అమానవీయంగా వ్యవహరించి, కేవలం రెండు నెలల పసిపాప ప్రాణం పోవడానికి కారణమైన నిందితులపై ప్రభుత్వం మరియు పోలీసులు అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం తరుపున వెంకన్న మాదిగ డిమాండ్ చేసారు. పసిపాప మృతికి కారణమైన సర్పంచ్ మరియు అతని అనుచరులపై సెక్షన్ 302 (హత్య కేసు) కింద కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని, బాధితులకు న్యాయం



జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని వెంకన్న మాదిగ హెచ్చరిస్తున్నారు.

## శిక్షణ కార్యక్రమంకు హాజరైన సర్పంచులు

**వాస్తవం-ముప్కాల్:** ఈ మధ్య నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19న ప్రారంభమైన శిక్షణ తరగతులు 28 వరకు కొనసాగనున్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇట్టి శిక్షణ



కార్యక్రమం కొనసాగనుంది. జిల్లా కేం ద్రంలోని న్యాక్ అకాడమీలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ముప్కాల్ మండలం నుంచి ఆయా గ్రామా ల సర్పంచులు ఇట్టి కార్యక్రమంకు హాజరయ్యారు. హాజరైన వారి లో ఏట్టెం మహేష్, దాసరి గంగాధర్, బర్కుంటా గంగాధర్, బర్కం గంగాధర్, బొమ్మెన లావణ్య, కొమ్ముల సాయవ్వ, నిమ్మల రాజమణి పాల్గొన్నారు..

# విప్లవ పోరాటానికి ముగింపు



**దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతల లొంగుబాటు**

**పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది**

**వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలి: డీజీపీ**

**డీజీపీ సమక్షంలో లొంగిపోయిన తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డి**

**అనారోగ్యంతోనే రహస్య జీవితం వదిలాం.. ప్రజా సమస్యలపై ఇకపైనా పోరాటాలు చేస్తాం: దేవ్‌జీ**

**నేపాల్‌లో గణపతి..**

**అదుపులోకి తీసుకున్న పోలీసులు?**

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 :** తెలంగాణలో రూపుదిద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. మంగళవారం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.మావోయిస్టులకు మద్దతిచ్చే వర్గాలు క్షీణించడం, క్యాడర్ల కదలికలపై పరిమితులు పెరగడం, నిరంతర కూంబింగ్ చర్యలు, సిద్ధాంతపరమైన అసంతృప్తి నేపథ్యంలో.. మిగిలిన వారిలోనూ తీవ్రమైన అంతర్మథనం జరుగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇంకా కేంద్ర కమిటీలో ముగ్గురు సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు, మిసిర్ బెస్రా, నరహరి ఉన్నారని, వీరిలో లక్ష్మణరావు అడవుల్లో లేరని, ఆయన వృద్ధాప్య సమస్యలతో ఎక్కడో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం ఉందని తెలిపారు. లక్ష్మణరావు, ఆయన భార్య జోడేబాయి కూడా ముందుకొచ్చి లొంగిపోతే వారికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది వివిధ క్యాడర్లలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని, వారంతా కూడా త్వరగా వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు.లొంగి పోయిన నలుగురు మావోయిస్టు నేతలపై ఉన్న రివార్డు మొత్తాన్ని డీజీపీ శివధర్‌రెడ్డి వారికి అందజేశారు. తిరుపతి, రాజిరెడ్డికి ఒక్కొక్కరిపై రూ.25 లక్షల చొప్పున ఉన్న రివార్డును, చొక్కారావు, నర్సింహారెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున ఉన్న రివార్డును కలిపి మొత్తం రూ.90 లక్షలను వారికి అందజేశారు. వీరికి పునరావాస పథకం ద్వారా అందే ఇతరత్రా అన్ని ప్రయోజనాలనూ త్వరలో అందిస్తామని తెలిపారు.

**రాజకీయ జీవితం కొనసాగిస్తా: దేవ్‌జీ**

అనారోగ్య సమస్యలతోనే తాము రహస్య జీవితాన్ని వదిలి వచ్చామని, వ్యక్తిగత జీవితం కోసం కాదని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అన్నారు. ప్రజా సమస్యలపై తమ పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. తాను రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తానని, నమ్మిన సిద్ధాంతాన్ని కాపాడుకుంటానని స్పష్టం చేశారు. చెప్పాల్సిన విషయాలు చాలా ఉన్నాయని, అన్నీ త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

**మావోయిజానికి ముగింపు లేదు: రాజిరెడ్డి**

మావోయిజానికి ఎప్పుడూ ముగింపు ఉండదని, పోరాట పద్ధతుల తీరు మాత్రమే మారుతుందని మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తున్నవారిని సంఘటితం చేసుకుంటూ తాను ప్రజాక్షేత్రంలోనే ఉంటానన్నారు. ప్రజాస్వామిక పద్ధతుల్లో పనిచేస్తామని, అయితే పార్లమెంటరీ వ్యవస్థ వైపు తాను వెళ్లనని స్పష్టం చేశారు. తమ ఆలోచనల విస్తృత రూపాన్ని త్వరలో ప్రజల ముందు ఉంచుతానని తెలిపారు.

**నేపాల్‌లో గణపతి.. తెలంగాణ పోలీసుల అదుపులోకి!**

మావోయిస్టు పార్టీ ప్రస్తుత కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితోపాటు ఆయన భార్య జోడే రత్నాబాయి అలియాస్ సుజాతను నేపాల్‌లో తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో వీరిద్దరిని సైతం మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న గణపతికి అడవుల్లో షెల్టర్ ఇవ్వడం ప్రయాసగా మారడంతో ఆయనను పార్టీ నాయకత్వం రెండేళ్ల క్రితం నేపాల్‌కు తరలించినట్లు తెలుస్తోంది.

ప్రజల కోసం అడవిబాట పట్టిన తన కొడుకు ఇంటికి క్షేమంగా రావాలని వనదేవతలు సమ్మక్క– సారలమ్మలను మొక్కుకున్నానని మావోయిస్టు నేత బడే చొక్కారావు తల్లి బడే బతుకమ్మ అన్నారు. చొక్కారావు పోలీసులకు లొంగిపోయారనే సమాచారం తెలియగానే సంతోషించానని 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. 30 ఏళ్ల క్రితం దూరమైన కన్న కొడుకును చూడబోతున్నానని బతుకమ్మ ఆనంద భాష్పాలు రాల్చారు. పలువురు గ్రామస్తులు బతుకమ్మ ఇంటి వద్దకు వచ్చి సంతోషం వ్యక్తం చేశారు. కాగా, దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి లొంగుబాటుతో ఆయన కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. "మా నిరీక్షణ నెరవేరింది.. జనజీవన స్రవంతి నిన్ను స్వాగతిస్తోంది పెద నాన్నా" అంటూ తిరుపతి తమ్ముడి కూతురు సుమ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది ఉన్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి చెప్పినవారిలో కేంద్ర కమిటీ సభ్యుడైన ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి తీవ్రమైన అనారోగ్యంతో నేపాల్‌లో ఉన్నట్లు భావిస్తున్నారు. మరో కేంద్ర కమిటీ సభ్యుడైన పసునూరి నరహరి అలియాస్ సంతోష్ ఈస్ట్ రీజినల్ బ్యూరోలో పనిచేస్తూ ఝార్కండ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఒడిసా రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న ముప్పిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో కమ్యూనికేషన్ వింగ్ ఇన్‌చార్జిగా ఉన్న వార్త శేఖర్ అలియాస్ మంగ్తూ, కేంద్ర కమిటీ సభ్యురాలైన ముప్పాళ్ల లక్ష్మణరావు భార్య జోడే బాయి అలియాస్ సుజాత మాడ్ డివిజన్ ఇన్ చార్జిగా ఉన్నట్లు పోలీసులు పేర్కొంటున్నప్పటికీ ఆమె గణపతితోనే ఉన్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ విద్యాకమిటీలో పనిచేస్తున్న నక్కా సుశీల, సాంకేతిక విభాగంలో పనిచేస్తున్న జాడి పుష్ప, ఏరియా కమిటీ సభ్యురాలైన రంగ బోయిన భాగ్య అలియాస్ రూపీ, కాశపోగు భవాని, కుంజం ఇడ్మాల్, అనిల్‌కుమార్‌లు ఇంకా అడవుల్లో రహస్య జీవితం గడుపుతున్నారని పోలీసులు తెలిపారు.

## 25మంది ఎమ్మెల్యేల

# రహస్య మంతనాలు

**బీఆర్ఎస్ మునిగిపోయిన నావ**

**కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు దిమ్మదిరిగే షాక్**

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 :** కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కూడా అధికార కాంగ్రెస్ పార్టీలో ముసలం ప్రారంభమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఫోన్‌లో మాట్లాడుకున్నారని చెప్పారు. మంత్రి పదవుల కోసం రెండు జిల్లాల ఎమ్మెల్యేలు రహస్య భేటీలు నిర్వహించారన్నారు. కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మునిసిపాలిటీల కౌన్సిలర్లు, కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లను మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సన్మానించారు. తర్వాత పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి గుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంజయ్ మాట్లాడుతూ.. "8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సోమవారం ఓ చోట రహస్యంగా భేటీ అయ్యారు. మంత్రుల కమీషన్లు, కలెక్షన్లపై చర్చించుకున్నారు.. వారి అవినీతి వల్ల పార్టీ భ్రష్టు పట్టిపోతోంది. మంత్రులుగా మాకు అవకాశం ఇవ్వండి అంటూ రాహుల్‌గాంధీకి లేఖరాశారు. ఇది వాస్తవం' అని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, తమకు నిధులివ్వడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నారాజ్‌గా ఉన్నారన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వాన్ని కూల్చే అవకాశం ప్రతిపక్షాలకు ఇవ్వరని, వారే ఆ పని చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ 'మునిగిపోయిన' నావ అని పేర్కొన్న సంజయ్.. ఆ పార్టీని రక్షించడం ఎవరి తరమూ కాదని తేల్చిచెప్పారు. మునిసిపల్ ఎన్నికల్లో 7 కార్పొరేషన్లలో ఆ పార్టీ అడ్రస్ గల్లంతు కాగా, అంతకుముందు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులే దొరక లేదన్నారు. 'కరీంనగర్ నగర పాలక సంస్థను బీజేపీ గెలుచుకోవడం మామూలు విషయం కాదు. ఇదొక కల. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై మేయర్ పదవి బీజేపీకి దక్కకుండా కుట్ర చేశాయి. కానీ, ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆ పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు చేసి స్వచ్ఛందంగా బయటికొచ్చి బీజేపీకి మద్దతునిచ్చారు.' అని సంజయ్ అన్నారు. ' సంజయ్ అనే నేను పార్టీలో లేకుంటే కుక్కలు కూడా పట్టించుకోవు. మా పార్టీలో ప్రతి కార్యకర్తకూ బీజేపీ కార్యాలయమే ఓ దేవాలయం,



పార్టీకంటే మేమే గొప్ప అనుకున్న వారంతా తెర మరుగయ్యారు' అని సంజయ్ పేర్కొన్నారు.

**స్వర్ణ దేవాలయంలా భాగ్యలక్ష్మి టెంపుల్**

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తమ బూట్లు నాకాల్సిందేనని మజ్లిస్ నేతలు చెబుతున్నారంటే.. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలని సంజయ్ మండి పడ్డారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా తీర్చి దిద్దుతామని సంజయ్ చెప్పారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆయన మాట్లాడారు. "అమ్మవారి శక్తి తెలిసే ఇక్కడి నుంచే చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 1640 రోజులు 1640 కి.మీ దూరం సాగింది" అని చెప్పారు.

**కాంగ్రెస్ కార్పొరేటర్**

## పోతుల శ్రీమన్ అరెస్టు..

**చర్లపల్లి జైలుకు తరలింపు**



**సుబేదారి, ఫిబ్రవరి 24:** హనుమకొండ కొత్తూరుకు చెందిన రౌడీషీటర్, కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీల విషయమై ఒకరిపై హత్యాయత్నం కేసులో శ్రీమన్‌ను ఇంటివద్దే మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సరూర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత ఏడాది మే 22వ తేదీన నసరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్‌నగర్‌కు చెందిన చీదార శ్రీనివాస్‌ను ఇంట్లోకి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడ్డారు. మాస్కులు ధరించిన ఇద్దరూ శ్రీనివాస్‌పై దాడి చేయగా అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అనతరం బాధితుడి ఫిర్యాదు మేరకు సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు. దాడికి పాల్పడినవారిలో హనుమకొండకు చెందిన సయ్యద్ యాకుబ్ అలియాస్ షకీల్ ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అతడిని విచారించారు. శ్రీనివాస్‌పై దాడి చేయించింది కార్పొరేటర్ శ్రీమాన్ అని అతడు తెలిపాడు.బాధితుడు శ్రీనివాస్– శ్రీమన్ మధ్య రూ.35 లక్షల ఆర్థిక లావాదేవీల కారణంగా గొడవలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. శ్రీమన్‌పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో గత ఆరు నెలలుగా కార్పొరేటర్ శ్రీమన్ పోలీసులకు దొరకకుడా తప్పించుకుని తిరుగుతున్నాడు. అయితే.. మంగళవారం హనుమకొండ కొత్తూరులో శ్రీమన్ ఉన్న విషయం తెలుసుకున్న సరూర్‌నగర్ పోలీసులు ఇంటికి అతడిని వచ్చి అరెస్టు చేశారు. అనంతరం అతడిని చర్లపల్లి జైలుకు తరలించినట్టు సమాచారం. శ్రీమన్‌పై హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్నట్లు హనుమకొండ పోలీసులు తెలిపారు.

# వ్యవసాయంలో రసాయనాలు తగ్గించాలి

**శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలి**
**మండల వ్యవసాయ అధికారి స్రవంతి**

**వాస్తవం : మనోహరాబాద్**



రైతులు వ్యవసాయంలో రసాయనాలను,యూరియా వాడకాన్ని తగ్గించాలని మనోహరాబాద్ మండల వ్యవసాయ అధికారి స్రవంతి అన్నారు.వ్యవసాయ అధికారులు మనోహరాబాద్,కూచారం రైతు వేదికల్లో మంగళవారం కృషి విజ్ఞాన్ కేంద్రం సహకారంతో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి స్రవంతి సైంటిస్ట్ ప్రతాప్ రెడ్డితో కలిసి రైతులకు ఎరువులను, పురుగుల మందులను,అవసరం మేరకు వాడుకుంటూ,నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.పంటల సాగులో సరైన చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు.యూరియా వాడకం తగ్గించడం వల్ల నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు.ఎరువుల వాడకం తగ్గించి జీవన ఎరువులు పి ఎస్ బి అజటో బక్టర్,రైజోబియం లాంటి ఎరువులు వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు అధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ స్రవంతి, ఏఈఓ లు నరేందర్,సచిన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రులను కలిసి మండలంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్.కె. గౌస్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లో మంత్రులను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు పున్నం ప్రభాకర్లను కలిసి మండల సమస్యలను వివరించారు.ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ప్రస్తావిస్తూ వాటిని త్వరితగతిన విడుదల చేయాలని కోరారు.అలాగే ఎల్లారెడ్డిపేట మీదుగా సిద్దిపేటకు నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని రవాణా శాఖను విజ్ఞప్తి చేశారు. అక్కపల్లి,దుమాల గ్రామాలకు అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కూడా కోరారు.ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రులు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన కేంద్ర బృందం

**వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేయాలని కూలీల డిమాండ్**

**వాస్తవం : మరిపెడ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రెండు రోజులుగా కేంద్ర బృందం విస్తృతంగా పర్యటించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వ వీబీజీ రాంజీగా మారుస్తున్న తరుణంలో దేశరాజధాని ఢిల్లీ మోర్డ్ నుంచి ప్రత్యేక కేంద్ర బృందం పర్యటన అమిత్ శ్రీ వాస్తవ్ నేతృత్వంలో మండలంలోని పాంబండతండ, పర్కజలతండా గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగింది.ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా నిర్మించిన క్రిమిటోరియాలు, నర్సరీలు,పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్, బజనతండా సమీపంలోని చుట్టు తవ్విన వర్షం నీటి ఇంకుడు గుంతలు పరిశీలించారు.ఈ పనులకు అయిన పేమెంట్ జరిగిన విధానం,ఎంబీ రికార్డులు పరిశీలించారు.అనంతరం గిరిజన ఉపాధి కూలీలు చేస్తున్న మట్టి తవ్వకం పనులను పరిశీలించారు.కూలీలతో కేంద్రం బృందం మాట్లాడుతూ పనుల వద్ద మంచి నీరు, నీడ, ప్రథమ చికిత్స అందుబాటులో ఉంటున్నాయని వారి ద్వారా తెలుసుకున్నారు. కొత్తగా అమలు అయ్యే వీబీజీ రాంజీ స్కీంలో ఏలాంటి మార్పులు చేయాలని కూలీలకుఅడిగారు. అందుకు కూలీలు బదులిస్తూ వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం బృందం అధికారులు అమిత్ శ్రీ వాస్తవ్, పారస్ శర్మ, మోహిత్ కుమార్, మధుసూదన్, రఘువీర్, మరిపెడ ఎంపీడీఓ వేణుగోపాల్రెడ్డి, బయ్యారం, గంగారం ఎంపీడీఓలు, ఎంపీఓ సోమ్లానాయక్, భూపాల్రెడ్డి, పర్కజాల తండ సర్పంచ్ బానోతు కొండయ్య,కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ రాజనర్సింహ



**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో చేయబడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం సర్పంచ్ రాజనర్సింహ నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.గ్రామంలో ప్రతి ఇంటి వరకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,పారిశుధ్య కార్మికులు,గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు

# కరెంట్ అసిస్టెంట్ హెల్పర్‌ను నియమించాలి

**వాస్తవం : కోనరావుపేట**



కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండా,కమ్మరిపేట తండా, అజ్మీరా తండా గ్రామాలకు అస్టెంట్ హెల్పర్ ను నియమించాలని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్, జయరాం లు సెస్ ఎఇ దివ్య కి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ.... రాబోయే వేసవికాలంలో తరచూ కరెంట్ సమస్యలు ఓవర్ లోడ్ వల్లవస్తాయని అన్నారు.గతంలో నియమించిన 5 గ్రామాలకు ఒక్క కరెంట్ హెల్పర్ ఉన్న ఒక్కడి వల్ల పనులు కావడం లేదని, 3గ్రామాలకు ప్రత్యేక అసిస్టెంట్ హెల్పర్‌ను నియమించాలని కోరారు.

# ప్రాణం కంటే హెల్మెట్ బరువు కాదు

**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎల్కతుర్తి ఎస్.ఐ అవగాహన సదస్సుఎల్కతుర్తి మండల కేంద్రంలో కోతులనడుమ గ్రామంలో ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత మరియు హెల్మెట్ ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు.శిరస్త్రాణం – జీవన కవచం: ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. రోడ్డు ప్రమాదాల్లో జరిగే మరణాలలో 80% తలకు గాయాలవ్వడం వల్లే జరుగుతున్నాయి.కుటుంబ బాధ్యత: మీరు సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మీ కుటుంబానికి చాలా ముఖ్యం. ఒక్క నిమిషం అజాగ్రత్త మీ కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది.నాణ్యమైన హెల్మెట్: కేవలం పోలీసుల నుంచి తప్పించుకోవడానికి కాకుండా, ఐఎస్ఐ (ISI) ముద్ర ఉన్న నాణ్యమైన హెల్మెట్‌లను మాత్రమే వాడాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు: డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం



అంటే పోలీసుల కోసం కాదు, మీ ప్రాణాలను కాపాడుకోవడం కోసం అని గుర్తించాలి.అని ఎస్.ఐ.ప్రవీణ్ కుమార్ తెలి పారు ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ విఠల్,వికిల్ పాల్గొన్నరు

### మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసులతో

# ప్రత్యేక సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వాస్తవం : రాజేంద్ర నగర్

మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకపోవడం మా ప్రాధాన్యత అని ఎవరూ ఆందోళన చెందవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్లోని బఫర్ జోన్,నిర్మాణ అనుమతుల విషయంలో తలెత్తిన వివాదాలపై స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందించారు. సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ నివాసితుల భవిష్యత్తు వారి పెట్టుబడులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిల్డర్ చేసిన తప్పులకు అమాయకపు కొనుగోలుదారులు బలి కాకూడదనేది ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. ప్రభుత్వ ప్రత్యామ్నాయాలు బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఫ్లాట్ల యజమానులకు ప్రభుత్వం తరపున రెండు రకాల ప్రత్యామ్నాయాలు పరిశీలనలో ఉన్నట్లు సూచించారు. అదే విస్తీర్ణంలో వేరే సురక్షితమైన గెటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్లను కేటాయించడం, లేదా ప్రస్తుతం మార్కెట్లో ఉన్న రేటు ప్రకారం తగిన నష్టపరిహారం చెల్లించడం. రాజకీయ ప్రలోభాలకు గురి కావద్దని కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని చెప్పారు. బిల్డర్లు నిబంధనలను అతిక్రమించి, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేసి ప్రజల కష్టార్జితాన్ని ఇబ్బందుల్లోకి నెట్టడం దురదృష్టకరమన్నారు. కానీ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచిస్తోందన్నారు. కొంతమంది మిమ్మల్ని భయపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని చెప్పుకొచ్చారు. వారి మాటలు నమ్మి మీ ఆస్తులను తక్కువ ధరకు అమ్ముకోవద్దని హితవు పలికారు. భవిష్యత్తులో ఈ వివాదాస్పద స్థలాలకు సరైన ధర రాకపోవచ్చు అన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇచ్చే ప్రత్యామ్నాయాలను ఉపయోగించుకోవాలని అపార్ట్మెంట్ వాసులను కోరారు. హైదర్గూడ 29 ఎకరాలు, ఉప్పరపల్లిలోని 3.10 ఎకరాలు,



పరిసర ప్రాంతాలలో 10 నుండి 12 ఎకరాలు బఫర్ జోన్ లో ఉన్నాయన్నారు. నిర్మాణాలకు అనుమతి లేనపటికి ప్రభుత్వం వీరికి నష్టపరిహారం చేలిచుటకు సిద్ధంగా ఉందన్నారు. మొత్తం 44.08 ఎకరాలలో హిమాయత్ సాగర్ కట్ట నుండి 500 మీటర్ లోపు ఉన్న నిర్మాణాలకు అనుమతి లేనప్పటికి ప్రభుత్వం వీరికి నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## నూతన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్‌కు సన్మానం

**ఆదర్శ మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం**
**సమస్య పరిష్కారంలో పాలకవర్గం ముందుగా కృషి చేయాలని అభ్యర్థన**
**వికలాంగులు, పెన్షన్ లేని వారికి సమయానికి సహాయం కోరారు**
**స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది హాజరై పరిశీలన**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా జరిగిన ఎన్నికల ఫలితంగా చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మభాయి నర్సింగరావు, మెదటి వార్డు కౌన్సిలర్ కప్ప మమత పోషయ్యను ఆదర్శ మిల్లర్ అసోసియేషన్ మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించడంలో పేదవారికి అండగా ఉండి, న్యాయపరమైన పనులలో సహకరించాలని, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అలాగే,వికలాంగులు,పెన్షన్ లేని వారికి సమయానికి సహాయం చేయడం ద్వారా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు కిష్టాపురం యాదయ్య, గౌరవ అధ్యక్షులు అటుకూరి స్వామి, ప్రధాన కార్యదర్శి పొన్నాల కుమార్,ఉపాధ్యక్షులు బాపట్ల రాములు,కోశాధికారి మైస సంతోష్,కార్యవర్గ సభ్యులు కొడకండ్ల స్వామి,ఎర్ర గణేష్,పెద్దమాతరి రాజేందర్, బాపట్ల ప్రశాంత్,కిష్టపురం కుమార్ వెంకటేష్,పల్లిపాటి కిరణ్, మైస అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. రైతన్నల ఆందోళన



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో మండలంలోని రైతన్నల మొక్కజొన్న పంట నేల కొరకడం జరిగింది. కోతులు మరియు పందుల బెడద ఉన్నప్పటికీ రాత్రి పగలు మొక్కజొన్న పంటను కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల సోమవారం కురిసిన వర్షానికి పంట నష్టపోవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు.రాష్ట్ర ప్రభుత్వం తమ నష్టాన్ని గుర్తించి సకాలంలో సహాయాన్ని అందించాలని రైతులు కోరుకుంటున్నారు.

# విద్యుత్ షాక్ తగిలి కాడెద్దు మృతి

వాస్తవం : మాడ్గుల

మాడ్గుల మండల పరిధిలోని ఇర్విన్ శివారులో సర్వే నెంబర్ 116 లో ట్రాన్స్ఫార్మర్ ఎత్తు తక్కువగా ఉండడ ముతో ఇర్విన్ గ్రామానికి చెందిన పెంటమళ్ళ రాములు రైతు కడెద్దు పక్కనే వున్నా వారి పొలంములో మేపుకొని తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా ప్రమాదవసత్తు విద్యుత్తు షాక్ కు గురి అయ్యి అక్కడి అక్కడే మృతి చెందింది పేద రైతు రాములుకు ప్రభుత్వం సహాయం చేయాలనీ.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని స్థానిక రైతులు కోరుతున్నారు



**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన**

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

షేక్‌పేట్ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం)లోని భీష్మ భవన్‌లో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను( రెండు కలిపి మొత్తం 72 చెక్కులు )జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ ఎంఆర్వో అనితా రెడ్డి,టిపిసిసి అధికార ప్రతినిధి నిజాముద్దీన్,షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు డి.సత్యనారాయణ,ప్రీతీ,జ్యోతి,సోనీ, రమేష్,లడ్డూ, బాలూ,బాబు,శేఖర్,స్వరూప,గీతమ్మ, సతీష్,దయానంద్,సంతోష్,అనితా,షెనాజ్,లాలు, మహేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడన్యాయవాదుల సంఘం చారిత్రాత్మక నిర్ణయం

వాస్తవం : వేములవాడ

మహిళా న్యాయవాదుల ప్రోత్సాహానికి వేములవాడ న్యాయవాదుల సంఘం కార్యవర్గ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. సంఘంలో మహిళా న్యాయవాదులకు ప్రత్యేకంగా నాలుగు పదవులను కల్పిస్తు కార్యవర్గంలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం జరిగిందని, ఈ నిర్ణయం మహిళా న్యాయవాదుల సాధికారతకు,వారి నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ..న్యాయవృత్తిలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని, మహిళా న్యాయవాదులకు సంఘంలో లైబ్రరీ,మహిళా ప్రతినిధి,సీనియర్ ఈసీ, జూనియర్ ఈసి మెంబర్లుగా ప్రత్యేక పోస్టులు కల్పించడం సంఘ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ నిర్ణయం ఇతర న్యాయవాదుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని,మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారా సంఘ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ఈ నిర్ణయంతో మహిళా న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, జాయింట్ సెక్రటరి సంపత్ గౌడ్,క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్, ట్రెజరర్ బొజ్జ మహేందర్,మహిళా ప్రతినిధి జక్కుల పద్మ, సీనియర్ కార్యవర్గ సభ్యులు తమ్మిరి అన్నపూర్ణ,గుడిపల్లి మహేష్,కనపర్తి రాజశేఖర్,గంప రమేష్,జూనియర్ కార్యవర్గ సభ్యులు బూర సరిత పాల్గొన్నారు.



### బస్తీ దవాఖాన,అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన

# గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్

17వ వార్డు కేంద్రాల్లో వైద్య సేవలు,మందుల నిల్వలు సమీక్ష
చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం,
కేంద్ర నిర్వహణ స్థితి పరిశీలన
వైస్ చైర్ పర్సన్ స్వయంగా వివిధ గదులను
పరిశీలించి వివరాలు సేకరణ
ప్రభుత్వ ఆసుపత్రులు, బస్తీ దవాఖానలను
ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గల బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మాబాయి నర్సింగరావు మంగ ళవారం స్వయంగా పరిశీలించారు. వైస్ చైర్ పర్సన్ దవా ఖానలోని వివిధ గదులను వైద్యాధికారిణితో కలిసి గమనిం చారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు,మందుల నిల్వలు, ఇతర సౌకర్యాల స్థితిని తెలుసుకున్నారు. ప్రతిరోజూ దవాఖా నకు వచ్చే రోగుల సంఖ్య, ఏ రకమైన వ్యాధులతో ఎక్కువగా రోగులు వస్తున్నారు అన్న వివరాలను అడిగి సమీక్షించారు. తదుపరి, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్ర నిర్వహణ స్థితిని పరిశీలించారు. వైస్ చైర్ పర్సన్ పద్మా బాయి నర్సింగరావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుప త్రులు, బస్తీ దవాఖానలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడం మున్సిపల్ ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు.

# ప్రాజెక్టు పూర్తి చేస్తామనడం సబబే.. పరిహారాల మాటేంటి?

భూ నిర్వాసితుడు బద్దం శంకర్ రెడ్డి

**వాస్తవం : హుస్నాబాద్**

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేస్తామనడం సబబే, సంతోషదాయ కమే. కానీ ప్రాజెక్టు కోసం భూము లు, ఇండ్లు సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు రావలసిన పరిహారా ల గురించి కూడా చర్చిస్తే బాగుం డేదని భూనిర్వాసితుడు బద్దం శంక ర్ రెడ్డి తో పాటు బొడిగె బాలయ్య వివరించా రు.సుమారు 50 ఎకరాల కు రావాల్సిన పరిహారం, అం దులో ఉన్న బావులు, కట్టడాల పరిహారం మరియు 60 మంది ఆడపిల్లలకు రావలసిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్, అలాగే కొంతమంది ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ లిస్టులో పేరు తప్పిపోయి ప్యాకేజీ రానివారు ఇలాంటి నిర్వాసి తులందరూ ఇండ్లు నిర్మించుకోవ డానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఒకేసారి రూ.5 లక్ష లు ఇవ్వవల సి ఉంది. ఇన్ని రకాల పరిహారాలు ఎప్పుడు ఇస్తారో మీటిం గ్‌లో చర్చించి వెల్లడిస్తే పరిహారాల కోసం ఎన్నో రకాలుగా పోరాడి క ళ్ళు కాయలు కాచేలా ఎదురుచూ స్తు న్న నిర్వాసితులు కూడా సంతోష పడే వారని ఆవేదనతో చెప్పారు. నిర్వా సితులు ఎప్పుడు ప్రాజెక్టుకు వ్యతిరే కంగా లేరు కానీ వారికి రా వలసిన న్యాయమైన,చట్ట ప్రకారం ఇవ్వవలసిన పరిహారాలు ఇప్పించ గలరని మా త్రమే కోరుతున్నారని వెల్లడించారు. నిర్వాసితులకు ఇవ్వ వలసిన పరిహా రాలు ఇచ్చినచో నిర్వాసితులు వేసి నఅన్ని రకాల కేసులు వాపస్ తీసు కోవడానికి



సిద్ధంగా ఉన్నారని,గత ప్రభుత్వం నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారా లు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెట్టి గోటితో పోయే దాన్ని గొడ్డలి దాకా తెచ్చి ప్రాజెక్టు పనులు ఆపే సింది. కాబట్టి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ మైనా అందరికీ అన్ని రకాల పరిహా రాలు ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయాలనికోరారు

# పదవ వార్డు కాలనీలకు మిషన్ భగీరథ నీటి సరఫరా

కౌన్సిలర్ కోట బాపురాజు నేతృత్వంలో
నూతన గేట్ వాల్వ్‌ల ఏర్పాటు
ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వేములఘాట్, వడ్డెర, యాదవ,
కుమ్మరి కాలనీలకు నాణ్యమైన తాగునీరు
అంగన్వాడి కేంద్రాలకు కూడా తాగునీరు అందింపు

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్‌లో ని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వేములఘాట్, వడ్డెర, యాదవ, కుమ్మరి కాలనీలకు మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా నూతన గేట్ వాల్వ్‌లను ఏర్పాటు చేసి,నాణ్యమైన తాగు నీటిని అందించడం ప్రారంభించబడింది. ఇదే విధంగా, కాలనీలలోని అంగన్వాడి కేంద్రాలకు కూడా తాగునీరు అందించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు.పదవ వార్డ్ కౌన్సిలర్ కోట బాపురాజు మాట్లాడు తూ..కాలనీ వాసులకు నీటిని అందించడం మా ప్రధాన లక్ష్యం.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి చేరడం మా కు సంతృప్తి ఇస్తోంది అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ సిబ్బంది,కాలనీల అధ్యక్షులు,స్థానిక నాయకు లు హాజరై గేట్ వాల్వ్‌ల ఏర్పాటు,నీటి సరఫరా పనుల ను పరిశీలించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

### సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా

# కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేముల వాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్ ఆది శ్రీనివాస్‌ను అభి నందించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై ఆశీర్వాదం అందించారని విప్ పేర్కొన్నారు.అదేవిధంగా వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విప్ ముఖ్యమంత్రిని కోరారు.దీనిపై ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**వాస్తవం : దౌల్తాబాద్**



నాగర్ కర్నూల్ లోని మల్ల న్న జాతరలో రజక కుటుం బం పై జరిగిన దాడిలో పసిపాప మరణానికి కారకు లైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అంగ డి జలంధర్ మాదిగ అన్నారు. ఆయన దౌల్తాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న దర్శనం కోసం వెళ్లిన కుటుంబాన్ని అడ్డుకోవ డం సరికాదని, కులం పేరుతో దూషిస్తూ ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా కుటుంబసభ్యులపై విచక్ష ణారహితంగా దాడి చేయడం దు ర్మార్గమని అన్నారు. ఈ దాడిలో రెండు నెలల పసికం దు మరణించడం అత్యంత విషాదకరమని దీనికి బా ధ్యులైన వారిపై హత్యా కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు.

### క్రీడా మహోత్సవాలను

# విజయవంతం చేయండి

బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్



**వాస్తవం : హుస్నాబాద్**

ప్రధానమంత్రి క్రీడా మహోత్సవాలను విజయవంతం చేయా లని బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దుర్శె ట్టి సంపత్ కోరారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం ప్ర ధానమంత్రి క్రీడా మహోత్సవ సన్నాహక సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు పీఎం క్రీడా మహోత్సవ కోఆరి నేటర్ దురిశెట్టి సంపత్, మాచర్ల కుమారస్వామి, బొమ్మగా ని సతీష్ హాజరయ్యారు. అనంతరం క్రీడా మహోత్సవ కర పత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యు లు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ పా ర్లమెంట్ పరిధిలో క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తె లిపారు.ఈ కార్యక్రమంలో క్రీడా నైపుణ్యం గల క్రీడాకారు లు ప్రతి ఒక్కరూ పాల్గొని వారిలో ప్రతిభను మెరుగుపరచు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొ డ్డి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కర్ణ కంటి నరేష్, అక్క న్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# చౌరస్తానా ..చావుకు రాస్తానా?

**సిగ్నల్ పాయింట్ స్థానంలో**
**ట్రాఫిక్ పోలీస్ బొమ్మ పెట్టిన వైనం**
**నాలుగు వైపుల నుండి ఒకేసారి దూసుకొస్తున్న వాహనాలు,**
**సిగ్నల్ పాయింట్ తీసేసి,ప్రయాణికుల పట్ల**
**అశ్రద్ధ చేస్తున్న అధికారులు**

**వాస్తవం : మందమర్రి**






మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాత బ స్టాండ్ ఏరియాలో గల చౌరస్తా. ప్రాంతంలో..నిత్యం వందలాది ప్రయాణికుల అదేవిధంగా వాహనదారులు నాలుగు వైపుల నుండి ఒకేసారి దూసుకొస్తూ.. భారీ ప్రమాదానికి సూచికగా మారింది.గతంలో ఈ ప్రాంతం లో వాహనదారుల్ని అదుపు చేయడానికి ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఉండేది .రోడ్డు మరమ్మత్తుతో ప్రస్తుతం దాన్ని తీసేసి అదే స్థానంలో ట్రాఫిక్ పోలీసు బొమ్మ పెట్టి భళే గమ్మత్తు చేస్తున్నారంటున్నారు వాహనదారులు. గతం లో.. ఈ ప్రదేశంలో చాలామంది మృత్యువాత పడ్డారు కూడా.. మందమర్రి పట్టణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాధ్యతాయుత సభ్యులు ,పట్టణ ఎస్సై ,సీఐ లు తమ వృత్తి ధర్మంలో భాగంగా..వాహనదారుల, కాలి నడకన రోడ్డు దాటే ప్రయాణికుల ప్రాణాలు కాపాడే ప్ర యత్నం చేయాలంటూ..ఆ ప్రదేశంలో సిగ్నల్ పాయింట్ ను పునః ప్రారంభం చేయించాలని పట్టణవాసులు అదే విధంగా ప్రయాణికులు వేడుకుంటున్నారు. సిగ్నల్ పా యింట్ ఏర్పరచని సమక్షంలో భారీ రోడ్డు ప్రమాదం సంభవించి ప్రయాణికుల కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి వస్తుందని పట్టణవాసులు, మేధావులు ,విద్యావే త్తలు,పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘా ల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# యూరియా యాప్‌తో రైతులకు తప్పని వెతలు

**ఓటిపి కోసం నిట్టూర్పులు,పడిగాపులు**

**వాస్తవం : హుస్నాబాద్**



యాసంగి సీజన్ లో రైతులకు యూరియా అవసరం ఉ న్నప్పటికీ ఓటీపీల కోసం గంటల తరబడి వేచి చూడ డం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా యాప్ వల్ల రైతులకు వెతలు తప్పడం లేదని స్వయంగా వారే చెప్పడం గమనార్హం. వర్షాకాలంలో యూరియా కొరత ఏర్పడి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అద విధంగా యాసంగి సీజన్ లో కూడా నిరీక్షణ తప్పడం లేదని, యాప్ ద్వారా ఎంటర్ చేసినా కూడా ఓటీపీ కో సం వేచి చూడడం జరుగుతుందని,ఈ విధానంతో రైతు లు ఇబ్బంది పడుతున్నారే తప్ప సులభంగా యూరియా పొందలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకువచ్చిన యూరియా యా ప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నప్పటికీ పూర్తిగా సఫలం కావడం లేదు అనడానికి ఇదే తార్కాణం.

**రైతుల ఆవేదన**

మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని సొసైటీకి 450 యూరియా బస్తాలు రాగా పట్టణానికి చెందిన మహిళ రైతు తన ఆవేదన వ్యక్తం చేసింది.చదువురాని మాకు చదువు వచ్చిన వారిని బతిమిలాడి బుకింగ్ చేసుకోవా ల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంట దగ్గర,వ్యవసాయ బావుల వద్ద పనులు అన్ని వదిలిపెట్టు కొని వచ్చినప్పటికీ ఓటిపి లేటుగా రావడం,సరిపడా యూరియా ఇవ్వకపోవడం వంటి పరిస్థితులు ఎదుర్కో వాల్సి వస్తుందని వాపోయింది.పందిళ్ల గ్రామానికి చెం దిన మరో రైతు మాట్లాడుతూ… వ్యవసాయం చేసుకో వాలన్న, పొలం కాడ పంట పండించుకోవాలన్నా యూ రియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని, సమ యం అంతా ఇక్కడే గడిచిపోతే పొలం పనులు ఎట్లా చేసుకునేదని ఆవేదన చెందాడు. ప్రభుత్వం రైతుల బా ధను అర్థం చేసుకొని యూరియా యాప్ ను తీసివేసి యధాతథంగా రైతులకు సక్రమంగా యూరియా పం పిణీ చేయాలని కోరాడు.

# శ్రీ ఆంజనేయం స్వామి ఆలయ పూజ సామాగ్రి వేలం పాట

**వాస్తవం : మద్నూర్**



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ప్రసిద్ధి చెందిన హనుమాన్ ఆలయం ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక మూడు రాష్ట్రాల్లో ప్రఖ్యాతగాంచిన మద్నూర్ మండలం లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ సలాబత్పూర్ ఆంజనేయస్వా మి ఆలయ ఆవరణలో పూజా సామాగ్రి అమ్మడానికి మంగళ వారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో కృష్ణ పాం డ్రే రూ.5,22 000లకు దక్కించుకున్నారు. అదేవిధంగా ఆలయ భూమి కౌలు వేలం పాటలో బందు మైసజీ రూ.52 వేలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాట నిర్వహించేందుకు ఉమ్మడి ని జామాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ శాఖ నుండి ఇన్స్పెక్టర్ కమలాబాయి హాజరయ్యారు.వీరి సమక్షంలో జరిగిన వేలంపాటలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ సలాబ త్పూర్ గ్రామ సర్పంచ్ దిగంబర్ పాలకవర్గం సభ్యులు పాల్గొనగా వేలంపాటలు భక్తులు పాల్గొన్నారు. పూజా సామాగ్రి వేలంపాట ఐదు లక్షల నాలుగు వేలు ఉండగా ఏడాది రూ.18000 పెరి గింది. పూజా సామాగ్రి వేలంపాట రెండు సంవత్సరాలకు గానూ నిర్వహించారు. ప్రతి సంవత్సరం రూ. 5 లక్షల ఇరవై రెండు వేలు కట్టవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. వేలం పాట పూర్తి కాగానే పూజా సామాగ్రి వేలంపాట వ్యక్తి సగం డబ్బులు చెల్లించారు. చేను కౌలు మొత్తం డబ్బులు చెల్లించారని అధికా రులు తెలిపారు.

## రొమ్ము ఆరోగ్య అవగాహన కార్యక్రమం




**వాస్తవం : ముప్కాల్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రొమ్ము ఆరోగ్య' అవగా హన ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు ఫ్యూజీ ఫిల్మ్ ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేం ద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో రొమ్ము క్యాన్స ర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్యూ జి ఫిల్మ్ మేనేజర్ నవ్య శ్రీ పాఠశాల ఉపాధ్యాయులకు రొమ్ము క్యాన్సర్ పై తగిన సూచనలను అందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యంకు ఫిల్మ్ సిబ్బం ది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్,పాఠశాల అ ధ్యాపక బృందం,ఫ్యూజి ఫిల్మ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**వాస్తవం : ఎల్కతుర్తి**



స్థానిక మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య వయస్సు 80 సంవత్సరాలు గడ్డి మం దు తాగి మృతి చెందాడు. ఎల్కతుర్తి పోలీసులు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.గొర్రె లింగయ్య (80) వ్యసా యం చేసి జీవనం సాగించేవాడు.కాలు విరిగి రెండు నెలలు కాగా అతుకదనే అనుమానం తో తీవ్ర మన స్తాపా నికి గురయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పొలంలో కొట్టె గడ్డి మందును సే విం చాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అత డి ని చికిత్స నిమిత్తం 108లో వరంగల్ యం.జి.యం కు తరలించారు. అక్కడ రెండు రోజులనుండి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారము రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్ స్కిడ్ అయి తీవ్ర గాయాలు



**వాస్తవం : ఎల్కతుర్తి**

ఎం.పి.డి.ఓ.కార్యాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో భార్య భర్తకు తీవ్ర గాయాలు అయినాయి స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజు రాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామంకు చెందిన వ్యక్తి తన బైక్‌పై తన భార్యతో హనుమకొండ వైపు వెళ్తుండగా, ఒక్కసారిగా బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది.ఈ ప్రమా దంలో సదరు వ్యక్తి స్వల్ప గాయాలు కాగా వెనుక కూ ర్చున్న అతని భార్య కిందపడగానే పక్కనే అటువైపే వెళ్తున్న లారీ వెనకటైరు ఆమె ఎడమకాలు పై వెళ్లగా కాలు నుజ్జు నుజ్జు అయింది .ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు,పోలీసులు 108 అంబులెన్స్‌కు సమాచారం అం దించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రి కు తరలించారు.రోడ్డుపై పడి ఉన్న ఇసుక,వేగంగా వెళ్లడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు ప్రాథ మికంగా నిర్ధారించారు. వాహనదారులు తప్పనిసరిగా హె ల్మెట్ ధరించాలని, వేగ నియంత్రణ పాటించాలని పోలీ సులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌పై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**మార్చ్ 5 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి**

పెద్దపల్లి : వాస్తవం



మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసినందున పట్టణాలలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలని, ప్రతి వార్డు పరిధిలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తూ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్చ్ 5 నాటికి బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వచ్చే చెల్లిపులు లబ్ధి దారుల అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో పెట్టుబడి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎల్2 జాబితాలోని లబ్ధిదారులను ఎంపిక చేసి అట్టి లబ్ధి దారులతోనే 2 బిహెచ్కె పతకం ఇండ్ల క్రింద నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడిఓ లు, ఏ. ఈ. లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సిగరేట్ల అమ్మకాలపై ఆకస్మిక దాడులు

వాస్తవం : వేములవాడ



నకిలీ సిగరేట్ల విక్రయాలపై వేములవాడ పట్టణంలో పలు కిరాణా షాపు లు, సూపర్ మార్కెట్, పాన్ షాప్ ల్లో టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంగళవారంఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా టాస్క్ ఫోర్స్ సిఐ నటేష్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ సిగరేట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణా షాప్స్, సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటించాలని సూచిస్తు నకిలీ సిగరేట్ల తయారీ లేదా విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

## మీ సేవ ఫీల్డ్ వెరిఫికేషన్ యాప్ పై

# సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్**
**మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై జిపిఓ, ఆర్ఐ లకు అవగాహన కల్పించిన కలెక్టరేట్ ఏఓ**

పెద్దపల్లి : వాస్తవం ప్రతినిధి





మంగళవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ మొబైల్ యాప్ వినియోగం పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిపిఓ, ఆర్.ఐ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రజలకు ఆదాయ ధృవీకరణ పత్రం యాప్ ద్వారా జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, త్వరలోనే ఈ యాప్ ద్వారా ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. మీ సేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై గ్రామపంచాయతీ అధికారులు, ఆర్.ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత సమయంలో మన లాగిన్ లోకి వచ్చిన అన్ని దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా డిస్పోజ్ చేయాలని అన్నారు. అనంతరం మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై ఈ.డి.ఎం కవిత విస్తృతంగా శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్షలకు సర్వం సిద్ధం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ జె మోహన్ రావు తెలిపారు. పరీక్షల ఏర్పాట్లను మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు పరిశీలించారు. ఈ పరీక్షల్లో ఇంటర్మీడియట్ ప్రథమ 100 విద్యార్థులు, ద్వితీయ 128 విద్యార్థులు, మొత్తం 228 మంది పరీక్షలు వ్రాసేందుకు సిద్ధం చేశారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలతో ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు వాడొద్దని, గుంపులుగా ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అధికారి ఎ మధు వాణి విధులు నిర్వర్తించనున్నారు. పరీక్షలకు ఎలాంటి అటంకాలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఇన్నోసెమ్ ఆధ్వర్యంలో

# ఉచిత ఆరోగ్య శిబిరం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ఫర్ కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్నోసెమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామానికి చెందిన 38 మందికి హెచ్ఐవీ రక్త పరీక్షలతో పాటు షుగర్, రక్తహీనత, రక్తపోటు వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిరక్షణ పై, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఇన్నోసెమ్ సంస్థ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తు ప్రజల ఆరోగ్య అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నోసెమ్ సంస్థకు చెందిన జిఎన్ఎం కల్పన, పల్లెదవఖాన డాక్టర్ రేణుక, ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మణ్, ఆశా వర్కర్ మంజుల, సురేఖ, గ్రామస్థులు పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

## నూతన సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ విజయవంతం

పెద్దపల్లి : వాస్తవం ప్రతినిధి





మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల, పెద్దపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన రెండో దశ 5 రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో అంతర్గం, ధర్మారం,ఎలిగేడ్, జూలపల్లి,మంథని,ముత్తారం (మంథని),రామగిరి మండలాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమ ణా రావు ముఖ్య అతిథిగా హాజరై,సర్పంచులకు కోర్సు పూర్తి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సర్పంచ్‌గా ఎన్నిక కావడం ఒక ఆశీర్వాదం. రాబోయే ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేసి,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శిక్షకులుగా డీఎల్పీఓ పెద్దపల్లి శ్రీమతి దేవకి దేవి,డీఎల్పీఓ మంథని కోమురయ్య,టీఓటీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ద్వారా సర్పంచులకు పంచాయతీ పరిపాలన,అభివృద్ధి కార్యక్రమాల అమలు,ప్రభుత్వ పథకాల నిర్వహణపై అవగాహన కల్పించబడింది.

## కారు,ఆటో ఢీకొని పలువురికి గాయాలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ వద్ద మంగళవారం అతివేగంగా అజాగ్రత్తగా దూసుకు వచ్చిన కారు ఆటోను ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలయ్యారు. ఆటోను ఢీ కొట్టి తప్పించుకుని వెళ్తున్న కారును వెంకటాపూర్‌లో కారును అడ్డుకున్న గ్రామస్తులు, రాజన్నపేట కు చెందిన రెడ్డిమల్ల నర్సయ్య కు చెందిన ఆటో సిరిసిల్ల నుండి గొల్లపల్లి కి వస్తుండగా, కామారెడ్డి నుండి సిరిసిల్ల వైపు వెళుతున్న కారు హరిదాస్ నగర్ వద్ద అతివేగంతో వచ్చి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడి ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలు కావడంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఎవరికి ప్రాణాపాయం లేనట్లు సమాచారం. ఢీకొట్టిన కారు సైతం ఎల్లారెడ్డిపేటకు చెందినదిగా సమాచారం. అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.


## గర్భిణీలకు వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత

వాస్తవం : సిరిసిల్ల



గర్భిణిలపై వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులతో జిల్లా కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత మాట్లాడుతూ..ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి పరీక్షించి అవగాహన కల్పించి డాక్టర్ పర్యవేక్షణలో చెకప్‌లు,ఐరన్ ఫోలిక్ మాత్రలను అందించవలసిందిగా సూచిస్తూ, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగునట్లు ప్రోత్సహించవలసిందిగా సూచిస్తూ, ఆరోగ్య కేంద్ర పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవలసిందిగా సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ నాగేంద్రబాబు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.



# గెలిచిన వాళ్లకు భయమెందుకో?

**దాడి చేసింది మీరా..మేమా**

**ఉత్తగనే ఉలిక్కిపడి, రౌడీల్ల రాళ్లు రువ్వితే..చైర్మన్ అవుతారా**

**7 మేమైనప్పుడు,14 మంది కచ్చితంగా మీ పక్షాన ఉన్నప్పుడు భయం దేనికి**

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మందమర్రి మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..సోమ వారం బిఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమం లో .. ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని విమర్శించ డం సిగ్గుచేటని మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు పుల్లూరిలక్ష్మణ్ ,పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడు తూ.. ఇటీవల మీడియా ..ద్వారా వస్తున్న సమాచారా నికి సంబంధించి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున క్యాతనపల్లి చైర్‌పర్సన్ ఎంపిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండి స్తూ.. అవి పూరిగా అసత్య ఆరోపణలన్నారు.బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగానే.. మీకు 14 మంది కౌ న్సిలర్లు ఉన్నారు, మాకు 7 మంది ఉన్నారన్నారు. అదే క్యాతనపల్లి మున్సిపాలిటీలో 14 మంది కౌన్సిలర్లు మీ పక్షాన ఉన్నప్పుడు,మీకు భయం ఎందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ త మ ఓటును వినియోగించుకునేందుకు మిగిలిన 7 మం ది కౌన్సిలర్లు అదేవిధంగా ఒక ఇండిపెండెంట్ సభ్యుడు కలిసి మొత్తం 8 మంది ఉన్నారు.ఇద్దరు కలిసి 10 మం ది అవుతారనే లెక్కలు మీరు చెబుతున్నారు. కానీ మాకు వచ్చిన సమాచారం ప్రకారం, మీ వర్గంలో ఉన్న 14 మంది కౌన్సిలర్లలో ఇద్దరిని బాల్క సుమన్ బలవంతంగా బెదిరించి, వారిని ఒక చోట నిర్బంధించి, మాకు ఓటు వేయకూడదని ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. ఈ విష యాన్ని కాంగ్రెస్ పార్టీకి తెలియజేసిన తర్వాత, ఎక్కడైనా ఆ కౌన్సిలర్లు చేతులు ఎత్తి ఓటు వేస్తారో, మున్సిపల్ చైర్మన్ పదవి చేజారి పోతుందనే ఉద్దేశంతో ..కావాలనే క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద మంత్రి వాహనంపై, పోలీసు ల వాహనాలపై, పోలీసులపై, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై రాళ్ల దాడి చేయడం ఎంతవరకు సమం జసం అన్నారు?మీకు భయం లేకపోతే, చైర్మన్ పదవి మీకే వస్తుందని నమ్మకం ఉంటే, ఇలాంటి దాడులు చేయాల్సిన అవసరం ఏముంది..మా కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడిలో, మీవారిలో ఒక్కరికైనా గాయాలు కాలేదా? ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య.మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహ రించారు కానీ.. అనవసర ఆరోపణలు, దాడులు చేస్తే ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదు ,మా మంత్రి ఒంటరిగా లేరు .మేమంతా ..ఆయన వెంటే ..దాదాపు 30 మందికి పైగా ఉన్నాం.. మీ..వారు వందల సంఖ్యలో ఉన్నారు.ఆయన కూడా.. మంత్రి పై నేరుగా దాడికి దిగారు . అధికారం ఉన్నప్పుడు, అధికారం లేనప్పుడు గుండాయిజం చేశారు .ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న అదే గుండాయిజం కొనసాగిస్తున్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా మీద అనేక కేసులు పెట్టించిచారు, రేషన్ కార్డుల కోసం ధర్నా చేస్తే , అలాగే అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని మేమంటే మా మీద విపరీత కేసులు పెట్టారు మర్చిపోయారా.రాష్ట్ర మంత్రి,ఒక ఎంపీ పైన మీరు ఇలా దాడి చేస్తే ,మరి సామాన్య కార్యకర్తల పరిస్థితి ఏమిటి? మీరు ప్రజలను రెచ్చగొట్టే విధానం చూసి ,ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తలు సహనంతో వ్యవహరిస్తున్నారు . మీరు ఎక్కడి నుంచి రాళ్లు వేశారో అందరూ ప్రత్యక్షంగా చూశారు. మీ నాయకులు ఎవరికైనా.. చిన్న గాయమైందా?మా కాంగ్రెస్ నాయకులకు ,పోలీసులకు విపరీత గాయాలయ్యాయి. ఇక ముందు మా మంత్రి పై అనవసర విమర్శలు చేస్తే రాబోయే రోజుల్లో మీకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని, ఇంకొకసారి మంత్రి పై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

